# బఫే

"అనంత"




"గీతా వెడ్స్ విజయ్" అని పూలతో అలంకరించిన తోరణం వంక చూసి, లోపలికి ప్రవేశించాడు మూర్తి. అందరూ భలే హుషారుగా ఉన్నారు. పట్టుచీరల రెపరెపలు, కాటుక కంటి రెప్పల టపటపలు, ఓర చూపులు, అవి కనపడకుండా రేబాన్లూ, రేమండు సూట్లూ, మంద హాసాల నుంచి, అట్ట హాసాల వరకూ అన్ని స్థాయిల్లో నవ్వులూ, గుసగుసలూ, రుసరుసలూ, ఛలోక్తులూ - చైతన్యం రూపుకట్టి నట్లుంది ఆ ఫంక్షన్ హాలంతా. హుషారు, సంతోషం, జీవం తొణికిసలాడుతున్నాయి అక్కడ.

ఎవరికి వారే, ఈ ఆనందం అంతా తమదే అన్నట్లు, ఆకర్షణ తమ లక్షణం అన్నట్లు ఉన్నారు. వాళ్ళని అలా చూస్తూంటే మూర్తి మనసుకి ఎంతో హాయి అనిపించింది. మరుక్షణం ఏదో తెలియని వెలితి గుండెల్లో చోటు చేసుకుంది. తను కూడా మిగిలిన అందరిలాగా, నవ్వుతూ, తుళ్ళుతూ ఎందుకుండలేదు? ఆనందించటం రాదా? ఎందుకు రాదు? ఇంట్లో తనంతటి అల్లరివాళ్ళు మరెవ్వరూ ఉండరు. తన అల్లరి అందరికీ ఇష్టమే. అన్నయ్య, వదిన, అక్క, బావలే కాదు, వాళ్ళ పిల్లలు కూడా తనంటే భలే సరదా అని ముచ్చటపడతారు. తన ఫ్రెండ్స్ గ్రూపు సరేసరి. ఎటొచ్చీ కొత్తవాళ్ళతోనే సమస్య. తనకి సిగ్గెక్కువ, చొరవ తక్కువ.

అందుకే తనెక్కడికీ ఒంటరిగా వెళ్ళడు. తనంతట తానుగా చొరవ తీసుకోడు. తెలిసిన వాళ్ళు తనది బ్రిటిష్ మెంటాలిటీ అనీ, బ్రిటిష్ మేనర్స్ అనీ అంటారు. ఈ ఫంక్షన్‌కి తనతో పాటు రమ్మని ఇంట్లోవాళ్ళని, ఫ్రెండ్స్‌ని, అందరినీ బతిమాలాడు. ఒక్కరైనా ఒప్పుకుంటేనా? కాదనటానికి లక్ష కారణాలు. తను మాత్రం రాక తప్పని పరిస్థితి.

పెళ్ళికూతురు ఒక ప్రైవేటు బ్యాంకులో ఆఫీసర్. తన ప్రాజెక్టు వర్కుకి ఎంతో సహాయం చేసింది. అడిగిన డాటా ఇవ్వటం పెద్ద విశేషం కాదు. తన రిసెర్చ్ వర్కు మీద ఎంతో కుతూ

హాలు ఏర్పాటుచేసి. సహకరించింది. ఆవిడ సహకారమే లేకపోతే. తనపని ఇంత త్వరగా అయ్యేది కాదు. ఆవిడ తనకి ఇప్పుడు మంచి స్నేహితురాలు. గురుతుల్యురాలు. తోడు లేదనే కుంటిసాకుతో ఆవిడ పెళ్ళికి రాకపోవటం అసమంజసం. ఇక్కడ పెళ్ళి కూతురు తప్ప తనకి తెలిసినవాళ్ళెవరూ లేరు. ఎలాగూ ఇంకెవ్వరూ లేరు కనుక ఆవిడని విష్ చేసి చక్కాపోతే సరిపోతుంది అనుకున్నాడు మూర్తి.

నేరుగా మంటపం దగ్గరకెళ్ళి నిలబడి, సూత్రధారణ అయ్యేదాకా ఆగి, ఆవిడకి అభినందనలు తెలిపి, గిఫ్ట్ పాకెట్ ఇచ్చాడు. వెనక్కి తిరగబోతుంటే, పెళ్ళిపీటల మీద ఉన్న గీత పక్కనే ఉన్న ఓ పెద్దకళ్ళ చలాకీ పిల్లతో "మూర్తి గారికి కొంచెం బిడియం. లంచ్ తినే దాకా అటెండ్ అవు" అని అప్పచెప్పింది. తప్పేది లేదనుకుంటూ, ఆ పిల్ల వెంట నడి చాడు మూర్తి.

"ఆహార వ్యవహారాల దగ్గిర మొహమాటం కూడదు సార్. చక్కగా భోజనం చెయ్యండి., మొహమాట పడకండి. మీరు సరిగా తినక పోతే, తరువాత నేను తినాల్సి ఉంటుంది చివాట్లు" అంటూ, అన్నిపదార్థాలూ ఒక ప్లేటులో పెట్టి చేతికిచ్చింది.

"మంజూ! నువ్విక్కడున్నావా? మీ అమ్మ పిలుస్తోంది రా" అంటూ మరో సన్నగా, రివటలాగా ఉన్న అమ్మాయి పిలిచిందీ చలాకీ పిల్లని.

"పేరు 'మంజు' కాబోలు. బాగుంది". అనుకున్నాడు మూర్తి.

"వస్తున్నా" అని అటు జవాబు చెప్పి, ఇటు తిరిగి మూర్తితో "మీరు తినండి నాకు తినిపించకండేం! ఇప్పుడు వచ్చి, మళ్ళీ వడ్డిస్తాను" అంటూ ఆ గడుగ్గాయి పరుగెత్తింది.

"థ్యాంక్యూ!" అన్నాడు పైకి. మనస్సులో మాత్రం "బఫే లంచ్‌లో వడ్డనేమిటి? నా బొంద! ఎగబడి తినడమే!! చొరవగలవాళ్ళు సుష్టుగా తింటారు. తనలాంటి మొహమాటస్తులు ఇక్కడ ప్లేట్లు పట్టుకుని తీరుగుతారు. ఇళ్ళకెళ్ళి, పెరుగన్నంతో కడుపు నింపుకుంటారు." అనుకున్నాడు.

అలాగే మొహమాటంగా ప్లేటుని చేతులో పెట్టుకుని, స్వీటుని కొరుకుతూ, అటూ ఇటూ చూస్తున్నాడు. తెలిసినవాళ్ళెవరైనా కనపడతారేమోనని. ప్రతిక్షణం జనారణ్యంలో ఒంటరిగా ఫీలవుతూ, వెళ్ళిపోదామనుకుంటున్నాడు. కానీ, పెళ్ళికూతురు గీత అంత చెప్పాక బాగుండదనుకున్నాడు. అంతకుమించి, ఆ గడుగ్గాయి పిల్ల ప్లేటు వదిలిపెట్టి వెళుతుంటే, పట్టుకుని వెనక్కి



## వసారా

చాలాకాలం నుంచి
నడుస్తున్నాను
ఈ వసారాలోనే నేను
గానీ,
నా గది చేరలేకపోతున్నాను,
ఎంత తిరిగినా
అంతులేని భూమధ్యరేఖ
ఈ వసారా,
అంతులేని సహారా,
నడిచేవారికి.
అంతులేని సముద్రం,
ఈదేవారికి.
ఎక్కడో నాకో గది వున్నదని
నాకు తెలుసు అక్కడ
ఇప్పటి వరకు నేను చూడని
ఒక మంచి నేస్తం
ఇప్పటి వరకు నేను వ్రాయని
ఒక మంచి కవిత
నాకోసం ఎదురుచూస్తోందని తెలుసు
నాకెదురు పడిన వాళ్ళ
అడుగుతున్నానప్పుడప్పుడు
ఈ వసారా ఎక్కడకెళుతుందని
వాళ్ళకీ తెలియదట!
వాళ్ళూ వాళ్ళూ గదులు వెతుకుతున్నారు
గది కనబడినా
గది తాళం తీయటానికి
తాళం చెవులు లేకపోయినా
గది వెతుకుతున్నారు.

మలయాళ మూలం: **కె. సచ్చిదానందన్**
తెలుగుసేత: **ఎల్.ఆర్. స్వామి**

పిలిచి మరీ తినిపిస్తుందేమోనన్న భయం మూర్తిని ఆపింది. పదార్థాలు రుచిగానే ఉన్నాయి. కానీ, గొంతు దిగటం లేదు. ఆ అమ్మాయి కనపడితే బాగుండు.. తిన్నానని చెప్పి మరీ కదలవచ్చు అని చూస్తున్నాడు.

ఇంతలో, సుమారు పది పన్నెండు మంది కుర్రాళ్ళ గుంపు బిలబిలలాడుతూ, సందడిగా వచ్చింది. వచ్చినవాళ్ళు పెళ్ళిమండపం దగ్గరకైనా వెళ్ళలేదు. నేరుగా భోజనశాల దగ్గరికే వచ్చారు. ప్లేటు తీసుకొని, వడ్డించుకుని, ట్రైన్ టైం దాటిపోతున్నవాళ్ళ లాగా ఆబగా, గబగబా తినేస్తున్నారు. వాళ్ళ చొరవ చూసి మూర్తికి ముచ్చటేసింది. తనెప్పటికైనా, వాళ్ళలాగా ఉండగలడా ? అని ఆలోచిస్తున్నాడు. వెంటనే, జవాబు తట్టింది. తనూ అలా ఉండగలడు. అందరూ తెలిసిన వాళ్ళయితే."

వంటలూ, వడ్డనలూ(?) సరిగా ఉన్నాయో, లేదో చూడటానికి, పెళ్ళిపెద్ద ఒకాయన అటుగా వచ్చి, అందరినీ సరిగా భోజనం చెయ్యమనీ కంగారు లేదనీ నెమ్మదిగా తినమనీ, ఇంకేం కావాలని అడుగుతూ మర్యాద చేస్తున్నాడు. కుర్రాళ్ళ దగ్గరకొచ్చి వాళ్ళని ఎగాదిగా చూసి,

"ఎవరి తాలూకు?" అని అడిగాడు.

"మగపెళ్ళివాళ్ళం" అన్నాడొక కుర్రాడు.

"ఏమవుతారు?" మళ్ళీ అడిగాడాయన తీక్షణంగా చూస్తూ.

"పెళ్ళికొడుకు ఫ్రెండ్స్‌మి" అన్నాడు మరొకడు.

"చదువుకొనేప్పుడా? ఉద్యోగంలోనా?" రెట్టించాడాయన.

"కాలేజీలో", అని ఒక కుర్రవాడనే లోపు, మరొకతను

"ఆఫీసులో" అన్నాడు.

"ఏ ఆఫీసండీ?" అతి వినయం ప్రదర్శిస్తూ అడిగాడా పెద్దాయన. ఎక్కడో పప్పులో కాలేశామని అర్థమయింది ఆ కుర్రవాళ్ళకి.

"మగపెళ్ళివారిని, అందులోనూ పెళ్ళికొడుకు ఫ్రెండ్స్‌ని అవమానం చేస్తారా?" తెచ్చిపెట్టుకున్న కోపంతో బెదిరించాడు వాళ్ళ గ్రూపుకి నాయకుడిలాగా కనపడుతున్న కుర్రవాడు.

"ఏమిటీ హడావుడి?" అటుగా వచ్చిన మరొక జరీకండువా పెద్దమనిషి అడిగాడు.

"ఎవరో ఆవారాగాళ్ళు, పెళ్ళివారమని వచ్చి, అందరికన్నా ముందు ఎగబడి తింటున్నారు."

మాటలు వినబడనట్టు గబగబ తింటున్నారా కుర్రాళ్ళు.

"ఈ చుట్టుపక్కల హాస్టళ్ళున్నాయి కదా, బావా! సెలవురోజైతే ఇంతే. ఒక రోజు మెస్ టికెట్ మిగులుతుందని కొందరు, ఆ తిండి తిని నోరు చవి చచ్చి, పెళ్ళి భోజనం కదా అని ఆశపడి కొందరూ వస్తుంటారు. పనీ, పాటా లేని కొందరు వాళ్ళతో కలుస్తారు" జరీకండువా చెప్పే మాటలు ఆశ్చర్యంగా వింటున్నాడు మూర్తి.

"ఇలాంటి బఫే భోజనాల్లో, ఎవరు తింటున్నారో తెలియదు. చివరికి, పెళ్ళివారికేమీ మిగలవు" పెళ్ళిపెద్ద తన బాధ వెళ్ళబుచ్చాడు.

"అయినా, వచ్చినవాళ్ళెవరో ఎవరికి తెలుస్తుంది? ఎవరికి వారు అవతలివారి తాలూకు అనుకుంటారు. నీలాగా రెండు వైపులా నిర్వహించేవాడికైతే తెలుస్తుందనుకో!" జరీకండువా పెళ్ళి పెద్దను మెచ్చుకున్నాడు.

"ప్లేట్లల్లో పెట్టుకున్నది తిని, మర్యాదగా బయటికి నడవండి. మళ్ళీ, ఈ ఛాయల్లో



## సనాతన ధర్మతేజం

మాక్స్‌ముల్లర్, మేడమ్ బ్లావెట్‌స్కీ, సిస్టర్ నివేదిత, అరవిందమాత, మదర్ థెరిస్సా వంటి వివిధ దేశాలకు చెందిన విజ్ఞులు హైందవ సంప్రదాయం పట్ల, భారతీయ గురువుల పట్ల, భారత దేశంపైనా మక్కువతో ఈ సనాతన ధర్మ స్రవంతిలో తామూ ఒకరై ధన్యత చెందారు.

ఇటీవల అమెరికాకు చెందిన ఫోర్డ్ మోటార్ కారు కనిపెట్టిన హెన్రీ ఫోర్డ్ మనవడు ఆల్‌ఫ్రెడ్, ఆయన భార్య షర్మిల కలకత్తా వచ్చినప్పుడు, ఇస్కాన్ వ్యవస్థాపకులు, హరేకృష్ణ ఉద్యమ పితామహుడు వేదాంతి, స్వర్గీయ ప్రభుపాదుల విగ్రహానికి పూజలు చేసి అంజలి ఘటించారు. శ్రీకృష్ణ పరమాత్ముని భక్తుడైన ఫోర్డ్ కలకత్తాలోని మయాపూర్‌లో ఇస్కాన్ టూరిస్ట్ ప్రాజెక్టు చేపడుతున్నారు. 600 కోట్లు ఖర్చుతో కూడిన ఈ ప్రాజెక్టును గొప్ప ధార్మిక యాత్రా కేంద్రంగా రూపొందిస్తున్నారు. కలకత్తాలో ఒక సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టుతోబాటు వేదిక్ ప్లానిటోరియం కూడా ఏర్పాటు చేయాలని సంకల్పించినట్లు తెలిపారు. వీరు మయాపూర్‌లో 9 అడుగుల శ్రీకృష్ణ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

కనపడితే, పోలీసులకి అప్పగిస్తాను" పెళ్ళిపెద్ద బెదిరించాడు. తినడం పూర్తయినవాళ్ళు ప్లేట్లని నిర్లక్ష్యంగా పడేస్తుంటే, ఆ పెద్దాయనకి కోపం వచ్చింది.

"నడవండి ముందు" అంటూ ఇంకా కదలనివాళ్ళని భుజంమీద చెయ్యివేసి తోశాడు. వాళ్ళు పైకి బింకంగా ఉన్నా, తప్పుకోటం అంత ఉత్తమం లేదని గబగబా వెళుతున్నారు. ఆ పెద్దమనిషి పక్కను ఉన్న మూర్తి భుజం మీద కూడా చెయ్యివేసి, "ఊ" అన్నాడు. అసలే బిక్కుబిక్కుమంటున్న మూర్తి, ప్లేటు అక్కడే పెట్టి చెయ్యి కడుక్కోకుండా, ముందుకి అడుగేశాడు. మనసు అధఃపాతాళానికి తొక్కినట్టుయింది. "ఎంత అవమానం" ఆ పెద్దమనిషి తనను కూడా, ఆ బేవర్సుగాళ్ళతో సమంగా లెక్క గట్టాడు. ఛీ ఛీ ఒక్కడూ ఇట్లాంటి చోటుకి రావటం తనదే పొరపాటు" అనుకుంటూ చిన్న పుచ్చుకున్న మొహంతో నడుస్తున్నాడు.

"మూర్తిగారూ! ఏమిటలా వెళ్ళిపోతున్నారు? కడుపునిండా భోజనం చేశారా? ఐస్‌క్రీం తీసుకుందురుగాని, రండి!" తుఫానులాగా వచ్చింది మంజు. వెళ్ళకపోతే రెక్క పుచ్చుకుని ఈడ్చుకెళ్ళేలాగా ఉంది.

"చెయ్యి కడుక్కుని వస్తాను" అని వాష్ బేసిన్ వైపున నడుస్తున్న మూర్తితో

"నేనిక్కడ వెయిట్ చేస్తాను మీ కోసం" అని ఆ పెళ్ళి పెద్దని

"అవును పెదనాన్నగారూ! ఏమిటిక్కడ గొడవ?" అని అడిగింది.

"ఏం లేదమ్మా! పెళ్ళి భోజనం తిని పోదామని వచ్చిన ఆ కుర్రాళ్ళలో కొందరు పిలానీలో చదివిన విజయ్‌కి క్లాస్‌మేట్స్‌ట. మరి కొందరు ఆస్ట్రేలియాలో పనిచేస్తున్న వాడి కొలీగ్స్ అట. కేటరింగ్ వాళ్ళమీద ఆథారిటీ చెలాయిస్తున్నారు."

పెద్దాయన చెపుతుంటే, మంజు సెలయేరులా గలగలా నవ్వుతోంది. చెయ్యి కడుక్కుని వస్తున్న మూర్తిని చూసి "మూర్తి గారూ! చూశారా ఈ వింత?" అంటూ ఇంకా నవ్వుతోంది.

మూర్తి అనీజీగా ఫీలవుతున్నాడు. మంజు పెదనాన్నగారు మూర్తిని చూపించి, "మంజూ ఈయన" అంటూ ఆగిపోయారు.

"గీతక్క ఫ్రెండ్. ప్రాజెక్ట్ వర్క్ చేశారని చెప్పేదే, ఆ మూర్తిగారు"

"సారీ మూర్తిగారూ! మీ గురించి తెలుసు. కానీ, చూడలేదు కదా! ఆ గుంపు తాలుకు అనుకున్నాను క్షమించండి" ఆయన మాటల్లో నిజాయితీ ఉంది.

"ఫరవాలేదు లెండి" మొహమాటంగా అన్నాడు మూర్తి.

"ఏం పెదనాన్నగారూ! ఈయన్ని కూడా సన్మానించారా, వాళ్ళతోపాటు?" మంజు అడిగింది.

"తెలియదు కదమ్మా! అయినా ఈయన్ని నేను ప్రత్యేకంగా ఏమీ అనలేదు."

"చూశారా, మూర్తిగారూ! చెప్పాలండీ అలా మౌనంగా ఉండకూడదు. చూడండి. మా పెదనాన్నగారెంత బాధపడుతున్నారో?"

ఆయన మొహంలోకి చూశాడు మూర్తి, బాధ ఉందేమోనని.

"చొరవగా ఉండటం, ఆ కుర్రాళ్ళ దగ్గిర నేర్చుకోండి"

"ఏమిటీ నేర్చుకునేది? ఎగబడి తినటమా?" అనుకున్నాడు మనసులో.

"నేను రాకపోతే, మీరు ఐస్‌క్రీమ్ తినకుండా వెళ్ళిపోయేవారు. తరువాత, నేను అక్కతో తినేదాన్ని.. ఏమిటంటారు?" మంజు, వాతావరణం తేలిక చెయ్యటానికన్నట్టు అడిగింది.

"చివాట్లు. నేను మీ పెదనాన్నగారితో తిన్నవి" అన్నాడు ఆ అమ్మాయి వెంట నడుస్తూ.

మంజు చివ్వున వెనక్కి తిరిగి చూసింది. మొద్దబ్బాయికి మాటలు వచ్చే అన్నట్టు. ✱


చదవండి! చదివించండి!!

# ఆటవిడుపు

పిల్లల సచిత్ర మాస పత్రిక

**మార్చి 2004 సంచిక**

**విజ్ఞాన వినోదాల విపంచిక**

